Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 22-12-42 * No. 235

పత్రికాసంపాదకుల స్థాయిసంఘనిర్ణయము

ఒకదినం హర్తాల్

ప్రభుత్వసభ్యుల ఉపన్యాసాల ప్రచురించరాదు

ప్రభుత్వపు టుత్తరువులకు అసమ్మతి

బొంబాయి, డిశంబరు 21:—

నేడు సాయంకాలము 6 గంటలకు కె. శ్రీనివాసనుగారి అధ్యక్షతకింద భారతపత్రికల సంపాదకుల స్థాయిసంఘసభ బొంబాయిలో ఇండియను మర్చెంట్సు ఛేంబరువారి భవనములో జరిగినది. ఆసభలో యీదిగువ తీర్మానము ఆమోదింపబడెను.

"భారతపత్రికల సంపాదకుల సంఘమువకును, ఇండియా ప్రభుత్వమునకును జరిగిన వరంబడికలోని మరతులను పూర్తిగా భంగపరుచునట్టి ఒక ఉత్తరవును యిటీవల కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వములవారు చేసినందున దీనినిగురించి అసమ్మతిని తెలుపుటకు దేశమునందంతటను అన్నిపత్రికల సంపాదకులను తమ పత్రికలను వకనాడు ప్రకటించుట మానివేయవలెనని ఈ సంఘమువారు సిఫార్సుచేయుచున్నారు. ఏ లేదిని ప్రకటన మానవలసినదియును యీ సంఘపు అధ్యక్షుడు నిర్ణయించి ప్రకటించును.

రాష్ట్రప్రభుత్వములు పై తెలుపబడిన వుత్తరువును మరల రద్దుపరుచువరకు గాని లేక యీసంఘము అధ్యక్షుడు మరల ననుమతి నిచ్చువరకు గాని తమ పత్రికలలో యీదిగువ తెలుపబడిన తెగలకు చేరిన వార్తలను సంపాదకులు ప్రకటించగూడదని కూడ ఈసంఘమువారు సిఫార్సుచేయుచున్నారు.

(1) ప్రభుత్వభవనములనుండి వచ్చెడు సర్కులరులు.

(2) నూతన సంవత్సర బిరుదముల పట్టికలు.

(3) బ్రిటిషుప్రభుత్వములోను, ఇండియా ప్రభుత్వములోను, రాష్ట్రీయప్రభుత్వములోను సభ్యులుగా నున్న వారోపగెడు ఉపన్యాసములు; ఈ వుపన్యాసములలో ప్రభుత్వ నిర్ణయములకును, ప్రకటనలకును సంబంధించిన భాగములనుమాత్రము పత్రికలలో ప్రకటించవచ్చును.

ఈసంఘసభలను జరుపుటకు తమ హోలునిచ్చినందుకు యీ సంఘమువారు బొంబాయి ఇండియను మర్చెంట్సు ఛేంబరువారికి వందనముల నర్పించిరి." నేటితో ఈసారి సంఘసభలు ముగిసినవి. (అ. ప్రె.)

కలకత్తాపై నేడుదయం మరొక శత్రువిమానదాడి

నష్టం స్వల్పమని ప్రభుత్వప్రకటన

ఆదివారం రాత్రి విమానదాడి వివరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22:—

'నేటిఉదయము, వేకువజామున కొలది శత్రువిమానములు కొద్ది కాలము కలకత్తా ప్రాంతముపై దాడిగావించెను. పూర్తి వివరము లింకను తెలియలేదు. కాని శత్రువువేసిన కొద్దిబాంబులవలన గాయపడినట్టి, మరణించినట్టి వారిసంఖ్య స్వల్పమనియు, ఆస్తి నష్టముగూడ స్వల్పమేననియు తెలియుచున్నది.' అని ఇండియా కమాండు జారీచేయుచు యుద్ధప్రకటన తెలుపుచున్నది.

మొదటిదాడిలో 6 విమానములు పాల్గొనెను

కలకత్తా, డిసెంబరు 21:—

ఆదివారంరాత్రి కలకత్తాప్రాంతముపై జరిగినదాడిలో దాదాపు ఆరడజను శత్రువిమానములు పాల్గొనెనని తెలియుచున్నది. నగర పరిసరములయందలి కొన్నిప్రాంతములలో చాలాబాంబులు వెదజల్లబడెను. గురిచూచి శత్రువు బాంబులు వేయలేదు. ఈ బాంబులు చాల శక్తివంతమైన చిన్నప్రేలుడుబాంబులు. ముఖ్యమని తలంపదగిన యే ప్రదేశముమీదను ఈ బాంబులు పడలేదు.

శత్రువిమానముల నడ్డగించుటకు మన ఫైటర్లు వెళ్లెను. కాని విమాన యుద్ధము లేవైనా జరిగెనో లేదో యింకను తెలియలేదు.

ప్రజల స్థైర్యము

దాడి జరిగినప్పుడు ప్రజలు ప్రశంసనీయమగు ధైర్యముతో ప్రవర్తించిరి. బాంబులు పడిన తావులలో ప్రజలు మామూలుగా పనిపాటలు చేసికొనుచున్నారు. గతరాత్రి ఏ. ఆర్. పి. వారికి యెక్కువ పని తగులలేదు. కాని వారికి నియమించినపనుల నన్నిటిని వారు వెంటవెంటనే, మిక్కిలి సమర్థతతో నిర్వహించిరి.

ఆస్తికి బహు స్వల్పనష్టము

నిన్నరాత్రి విమానదాడికి గురియైన ఒక ప్రదేశమునకు అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి వెళ్లిచూచెను. ఆస్తికి బహు స్వల్ప నష్టము కలిగినట్లు అతడుకనుగొనెను. బాంబుపడుటవల్ల భూమిలో నొక పెద్ద గుంట మాత్రమేర్పడియుండెను. అతడన్నటివారితో మాట్లాడగా వారు శాంతముగాను నిర్భయముగాను వుండిరి.

నష్టంగూర్చి కార్పరేషను సభలో ప్రశ్న

శత్రు విమానదాడివల్ల మరణించినవారి సంఖ్య యెంత, గాయపడినవారి సంఖ్య యెంత అని నేడు కలకత్తాకార్పొరేషను సభలో ప్రశ్నింపగా ఈ విషయములకు ప్రభుత్వమువారే ప్రకటింపవలసునని కార్పొరేషను చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసరు బదులుచెప్పెను.

కలకత్తాకు సివిలు డిఫెన్సు కార్యదర్శి ప్రయాణం

న్యూఢిల్లీ, డిశంబరు 21:—

శత్రువిమానదాడులను ప్రతిఘటించుటకు పని యెట్లు జరుగుచున్నదో కనుగొనుటకును ఇకముందు దాడులుజరుగుచో ప్రతిక్రియను గావింప ఇండియాప్రభుత్వంవారు బెంగాల్ ప్రభుత్వమున కెట్లు తోడ్పడ వీలగునో విచారించుటకును సివిల్ డిఫెన్సుశాఖ డైరక్టరు జనరలు, ఇండియాప్రభుత్వ సివిల్ డిఫెన్సు డిపార్టుమెంటు కార్యదర్శియగు ఇబ్బట్సన్ గారును, యితర అధికారులును వెంటనే విమానముపై కలకత్తావెళ్ల సంకల్పించుచున్నారు. ఇబ్బట్సన్‌గారితో సివిల్‌డిఫెన్సు డిపార్టుమెంటు సలహాదారు బ్రిగ్‌కమాండర్ స్టీలీపర్సిన్సుగారుగూడ వెళ్లెదరు. వీరిరువురు చిట్టగాంగ్ గూడ వెళ్లెదరు.

చిట్టగాంగ్‌పై శత్రు విమానదాడి

న్యూఢిల్లీ, డిశంబరు 21:—

కలకత్తామీదమాత్రమే గాక ఆదివారం రాత్రి 2 శత్రువిమానములు చిట్టగాంగ్ ప్రాంతములో గూడ బాంబులు వేసెనని జననష్టము గాని, ఆస్తికి నష్టముగాని కలిగినట్లు యింతవరకు తెలియలేదు.

చిట్టగాంగ్ తపాలాశాఖ సిబ్బంది ధైర్యము

చిట్టగాంగ్, డిసెంబరు 17:—

తపాలా, తంతిశాఖ డైరెక్టర్ జనరల్ షుబర్టుగారు చిట్టగాంగ్‌వెళ్లి పరిస్థితులు చూచి విమానదాడుల సమయమున శాంతముగాను, ధైర్యముతోను తమపనులు నిర్వర్తించిన తపాలాశాఖ సిబ్బందిని అత్యంతము ప్రశంసించెను.

బెంగాల్ గవర్నరుకు రాజప్రతినిధి తంతి

కలకత్తా, డిశంబరు 21:—

శత్రువిమానదాడులవలన నష్టపడిన 'ప్రథమ రాజధాని పట్టణ' ప్రజలు చూపిన ధైర్యసాహసములను, నిబ్బరమును కొనియాడుచు, నగరమునందలి రక్షణయేర్పాటులు బాగుగా పనిచేసినందుకు సంతసము వెలిబుచ్చుచు రాజప్రతినిధి బెంగాల్ గవర్నరుకు తంతివార్త పంపియున్నాడు.

ఫజల్‌ల్‌హక్కు సందేశము

ఆపత్తు కలిగినప్పుడు ప్రజలు నిశ్చలముగాను, శాంతముగాను వున్నందుకు అభినందించుచు బెంగాల్ ప్రధాని కలకత్తాపౌరులకొక సందేశము పంపెను.

మిల్లు పనివారు పనులకు వచ్చిరి

మిల్లులలోను, ఇంజనీరింగు కంపెనీలలోను పనిచేయుటకు పనివారందరు వచ్చిరి. సోమవారము ఉదయము సాధారణముగా పనులలోనికి వచ్చువారికంటె నేటి ఉదయము కొన్ని ఇంజనీరింగు కంపెనీలలో యెక్కువమంది పనికి వచ్చిరి. అని బెంగాల్ ప్రభుత్వ లేబర్ కమిషనరు తెలిపెను.

కలకత్తా ప్రజలకు హెచ్చరిక

ఇటీవల జరిగిన దాడి సమయమున చాల దీపములు బయటికి కనబడుచుండెననియు, అట్లు కనబడ నివ్వరాదనియు, ఈ నియమము నుల్లంఘించు వారిపై కఠిన చర్య కైకొనబడుననియు కలకత్తా పోలీసు కమిషనరు హెచ్చరిక గావించుచున్నాడు.

మధ్యధరాలో మహాసంగ్రామానికి సన్నాహాలు

లండను, డిసెంబరు 21:—

మధ్యధరాసముద్రంలో జరుగనున్న మహాసంగ్రామానికి మిత్రమండలిరాజ్యాలు, అక్షిసు రాజ్యాలు నూతన యుద్ధనావల నిర్మాణకార్యంమరుకుగసాగించుచున్నదని న్యూయార్కు రేడియో వార్త తెలుపుచున్నది:

జిబ్రాల్టరుప్రాంతాన యుద్ధనావలు, విమానాలు అధికముగ చేర్పబడుచున్నవని మాడ్రిడునుండి వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది.

టిరానాలో అల్లరులు

లండను, డిసెంబరు 21:—

అల్బేనియా ప్రధానపగరమగు టిరానాలో దేశభక్తులు అల్లరులు జరుపుచున్నారనియు, ఈ అల్లరులను అణచుటకు ఇటలీనుండి సేనలు పంపబడుచున్నవనియు మొరాలో రేడియో వార్తల తెలియుచున్నది. టిరానాలో ఇటలీపైనికాధికారియున్న రాజభవనము ఎదుట ఒకపెద్దగుంపు చేరి ఇటలీపట్ల ప్రతికూలభావమును ప్రదర్శించుచు అల్లరి చేసెనరనియు, భవనముపై రాళ్లు రువ్వబడెననియు, కిటికీ అద్దములన్నియు ధ్వంసమైనవనియు ఈ వార్తలో తెలుపబడెను.

బర్మాపై మిత్రమండలిదాడి

ప్రాముఖ్యం

అమెరికా - చైనా పత్రికల విమర్శలు

కలకత్తా కువద్రవం లేకుండాచేయు మార్గం

న్యూఢిల్లీ, డిశంబరు 21:—

ఉత్తర ఆరకానున దలి మిత్రమండలి సైన్యముల చర్యలను వీక్షించుచున్న ఒక విలేఖరి డిసెంబరు 17 తేదీన ఈ క్రింది వార్త పంపెను:—

ఒకటి రెండుగంటల క్రిందట ఆరకానులో నొక పట్టణము మాంగ్డాపద్ద నేను దిగితిని. ఈ పట్టణము నాఫ్‌నదిమీద నున్నది. తిరిగి మిత్రమండలివారి హస్తగతమైన ముఖ్య పట్టణములలో నిది మొదటిది. ఒక్కసుపాకియైనను కాల్పకుండ ప్రసిద్ధికాంక్షిన ఒక భారతసైనికపటాలము రాత్రిపూట దీని నాక్రమించెను. ఈ పట్టణమునకు ఉత్తరమున 17 మైళ్లదూరమున నున్న బూతిడాంగును గూడ రక్తపాతమేమియు లేకుండ బ్రిటిషు, భారతసైనికులు ఆక్రమించిరి.

మాగ్వే విమానాశ్రయముపై దాడి

న్యూఢిల్లీ, డిశంబరు 21:—

నిన్న ఉదయము ఆర్. ఏ. ఎఫ్. బ్లెన్‌హీం బాంబర్లు ఫైటర్ల సహాయముతో వెళ్లి బర్మాయందలి మాగ్వే విమానాశ్రయముపై చాల బాంబులు వేసెను. మంచి ఫలితములు కలిగినట్లు తెలియవచ్చెను.

అమెరికా చీనాల సంతసము

వాషింగ్టన్, డిసెంబరు 21:—

బర్మాలో బ్రిటిషువారు ముందుకు పోవుచున్నందుకువాషింగ్టనులో సంతసముప్రబలియున్నది. భారతదేశముపై జపాను దండయాత్ర చేయక తప్పదనియు, పెసిఫిక్‌లో మిత్రమండలివారు క్రొత్తపోటు ప్రారంభింపవలెననియు చీనాయందలి నొప్పు సైనికాధికారులు చెప్పుచుండిరి. ఈ క్రొత్త పోటువల్ల బర్మానుండి శత్రువులను పారద్రోలి భారతదేశమునకు భయము లేకుండ చేయ వీలగుననియు, తరువాత జపానుపై విజృంభింప వచ్చుననియు వారు చెప్పుచున్నారు.

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్

జర్మాను పూర్తిగా మరల జయించుటకిది ప్రయత్నము కాకపోయినను, విజృంభించుటకు భారతసైన్యము సిద్ధముగా నున్నట్లు వ్యక్తము చేయునని న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ వ్రాయుచున్నది.

వాషింగుటన్ పోస్టు

శత్రువుతో పట్టుబట్ట జనరల్ వావెలు సిద్ధముగా నున్నాడని ఈ దండయాత్రవల్ల స్పష్టమగుచున్నది. బర్మాగుండి శత్రువులను పారద్రోలి తరువాత దూరప్రాచ్యము నందంతటను జపానుపై విజృంభించుట మిత్రమండలివారి లక్ష్యమని గూడ యిందువల్ల స్పష్టమగుచున్నది.

చైనాలో సంతసము

చంకింగు, డిసెంబరు 20:—

తూర్పు బర్మాలోనికి మిత్రమండలివారు ప్రవేశించి నందుకు చైనా పత్రికలు చాల ప్రాముఖ్య మొసంగుచున్నవి. చాల పలుకుబడికల పత్రిక టాకంగ్‌పో యిట్లు వ్రాయుచున్నది:—

మిత్రమండలివారు విజృంభించిరను వార్త పరమానందము కలుగజేయుచున్నది. బర్మాపై తిరుగుదాడి ప్రారంభించుట కిది ప్రారంభముగా నున్నది. జపానువారు ప్రతిఘటింపకుండ వెళ్లిపోవుటవల్ల బర్మాలో జపానువారిబలము ఆత్మరక్షణకుమాత్రమే చాలియున్నదని స్పష్టమగుచున్నది

నైనికముగా అత్యంతప్రాముఖ్యము

బ్రిటిషువారు బర్మాలోప్రవేశించి నందుకు చెల్లుట సైనికముగా నత్యంత ప్రాముఖ్యముగలదని సిన్-వాన్-పో పత్రిక వ్రాయుచున్నది.

టోకియో వ్యాఖ్య

లండను, డిశంబరు 22:—

లండను టైమ్సు నేడు సంపాదకీయం వ్రాస్తూ ఆక్యాబు నైపు బ్రిటిషు, ఇండియను సేనలు పోవటంలో గల ప్రాముఖ్యా

(2 వ పేజీ చూడుడు)

జపానుసేనను చైనావారు నిలువరించిరి

చంకింగు, డిసెంబరు 21:—

బర్మాయందలి దక్షిణపాక్ స్టేట్లలో నాలైనదిదాటిన జపానుసైనికులను, నదిగట్టున చైనాసేనలు నిలువెనయు, జపానుసైన్యము సుంబుపు వెళ్లజాలకున్నదనియు నేటి రాత్రి అధికారులు ప్రకటించిరి.

లాషియోపై బాంబులు

చంకింగు, డిశంబరు 21:—

ఆదివారము మధ్యాహ్నము చీనాయందలి అమెరికా విమానదళము బర్మారోడ్డు అంతమగు లాషియో పట్టణముపై బాంబులు వేసిరి.

ఆస్ట్రేలియాపై దండయాత్ర

జపాను ప్రారంభించవచ్చును

ఆస్ట్రేలియాప్రజలకు సైనికశాఖామంత్రి హెచ్చరిక

మెల్బరన్, డిశంబరు 21:—

సైనికశాఖామంత్రి యఫ్. యం. ఫోర్డు గారు నేడు ఆస్ట్రేలియనులకు కొత్తగా దండయాత్ర రావచ్చునని హెచ్చరిక చేస్తూ యిట్లు చెప్పెను:—

"జపాను దక్షిణంగా రాకుండా ఆపివట్టపరచినా ఆస్ట్రేలియామీద జపాను దండయాత్ర చేయటానికి యిటువచ్చి మిత్రమండలితో సంబంధంలేకుండా పోరు చేయవచ్చు. వైరృతి పసిఫికులో గలుగనున్న విజయాలతో జపానుకు యీ యుద్ధంలో దుర్దశ ప్రారంభమైందని కొందరు వ్యాఖ్యాతలంటున్నారు. నేను గూడా అట్లాంటి స్థితి యేర్పడితే మంచిదనుకొనే వాడనే. కాని అట్లా కావలె నని మన కోరికమాత్రమే. ఆస్ట్రేలియాసైన్యము త్వరలోనే ఆత్యధిక బలమును సమకూర్చుకోగలదు."

ట్యునీషియా :

ఆక్సిసు విమానాశ్రయాలపై దాడి

ఫ్రెంచిసేనల యుద్ధచర్యలు

ఆక్సిసు నౌకానష్టము

లండను, డిసెంబరు 21:—

ఉత్తరాఫ్రికాలో మిత్రమండలి ప్రధాన కార్యాలయమునుంచి రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తూ యీరోజు ఉత్తరరంగంలో విమానముల పహరామాత్రం జరిగినట్లు, భూమిమీదగూడా అట్లాగే పహరా జరిగినట్లు, శత్రుబలం యెంతఉందోకనుక్కుంటున్నట్లు తెలుపుచున్నాడు. దక్షిణప్రదేశంలో నున్న సైన్యములకు సంఘర్షణము జరుగుచున్నది.

ఆక్సిసు నావలపై దాడి

ట్రిపోలీకి వాయవ్యంగా విహరిస్తున్న బ్రిటిషు విమానాలు ఆక్సిసు సాయుధనావలపై దాడిచేసెను. ఒకటి తగులబడెను. మిగిలిన వాటికి నష్టము గలిగెను. అని మొరాలో రేడియోవార్తలో ఉంది.

ఫ్రెంచిసేనల చర్యలు

ట్యునీషియా దక్షిణరంగంలో ఫ్రెంచి సేన లున్నచోట్ల సైనికసంఘర్షణ బాగా ఉన్నట్లున్ను మొరాలో రేడియో వార్తలో ఉన్నది. ఫ్రెంచి సేనలకు మిత్రవిమానాలు బాగా సహాయం చేస్తున్నవి. ఫ్రెంచిసేనలు కైరూఆనకు పడమరగా ఒకచోటు నాక్రమించియున్నవి. ఆక్సిసు టాంకు లెంతటిదాడి జరిపినా దాన్ని పీడలేదు.

బిజర్టారేవుపై నిన్నరాత్రి దాడికిపోయిన విమానాలన్నీ చెక్కుచెదరకుండా స్వస్థానములజేరెను. గాలి అనుకూలంగా ఉండటంతో అన్నిరంగాలలోను విమానముల సంరంభము యెక్కువగా సాగింది.

అమ్మకము భారీగా జరుగుచున్నది

సంక్రాంతి అమ్మకములు

చీరలు, ధోవతులు, అంగవస్త్రములు, పర్టింగులు, తువాళ్లు, ప్రింటెడ్ గుడ్డలు, వగైరా, వగైరా.

మంచి స్టయిల్సులో నాణ్యమైన రకములు - అందమైన డిజైనులు

మావద్ద శ్రేష్ఠమయిన దుప్పట్లు కలవు - వాటిని వాడిచూడుడు.

మా అమ్మకపు యెంపోరియములలో ప్రదర్శింపబడియున్నవి

1. 2/38 సైక్రాఫ్సు రోడ్, ట్రిప్లికేను, మద్రాసు.
2. 319, మెయిన్ రోడ్, రాజమండ్రి.
3. 47-48, బజార్‌వీధి, బెజవాడ.
4. 11/471, మెయిన్ రోడ్, తెనాలి.
5. ట్రంకురోడ్, నెల్లూరు.
6. 440, తెంగుపూరురోడ్, బళ్లారి.
7. ఇ. కృష్ణస్వామి సత్రంవద్ద, కర్నూలు.
8. 98, లాంగ్ బజార్‌రోడ్, నెల్లూరు.
9. 347, బజారువీధి, సేలం.
10. 10/81, బిగ్‌బజార్‌రోడ్, కోయంబత్తూరు.
11. బజారువీధి, కుంభకోణము.
12. 13, తేరడి కడైవీధి, తిరుచునాపల్లి.
13. మిఠాయిబజారు, కాలికట్.
14. 1, సరబత్ ఖానావీధి, మధురై.
15. స్టాల్-7, తిరునల్వేలి డిస్ట్రిక్టు యిండస్ట్రియల్ మ్యూజియం.
16. బి అండ్ సి మిల్సు ప్రదర్శనశాలలు, రత్తన్‌బజారు, మద్రాసు.

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటీ, లిమిటెడ్,

1/159, మౌంట్‌రోడ్, మద్రాసు.

బర్లిను సమాలోచన

రెండు ముఖ్యనిర్ణయాలు

ఫ్రాన్సుతో అక్షిసురాజ్యాలు ప్రత్యేకసంధి గావించుకొనునా?

స్టాకుహాం, డిశంబరు 21:—

బర్లినులో లావలుతో హిట్లరు జరిపిన సంభాషణల ఫలితంగ కొన్ని ముఖ్యమగు నిర్ణయములు గావింపబడిన వని బర్లినునుండి ఇప్పటికి వచ్చిన వివిధ వార్తలవల్ల స్పష్టమగుచున్నది. ఫ్రాన్సునుండి జర్మనీకి అధికముగ కార్మికులను పంపుటను గూర్చి ఒక నిర్ణయము జరిగినదని ఊహింపబడుచున్నది.

ఫ్రాన్సు జర్మని సంబంధములు, ఫ్రాన్సు రాజ్యభాగములపై ఇటలీ కోరికలు మున్నగు సమస్యలను పరిష్కరించుచు అక్షిసు రాజ్యములు ఫ్రాన్సుతో ప్రత్యేక సంధి ఒడంబడిక గావించుకొనులకు ఈ సంభాషణలలో నిర్ణయింపబడినట్లు కొందరూహించుచున్నారు.

జర్మను వార్తాసంఘ ప్రకటన

బర్లిను, డిసెంబరు 21:—

ఈ వారాంతంలో హిట్లరు కేంద్రస్థానమున జరిగిన సమాలోచనలలో కొన్ని నూతన ఏర్పాటుల పరిశీలనజరిగె నని జర్మను న్యూస్ ఏజెన్సి ప్రకటన తెలుపుచున్నది. ఫ్రాన్సు ప్రభుత్వాధికారితో ఈ సందర్భమున జరిగిన సంభాషణలు ప్రత్యేకోద్దేశముతో ఏర్పరుపబడిన వని నుత్రేక్షింపవలెను.

సుల్తానా ప్రాంతమున మిత్రసైన్యములు

రామెలు సేనల పలాయనము

కైరో, డిశంబరు 21:—

అష్టమసైన్యము ఆక్సిసు సేనలను వెన్నంటిపోవుచునే యున్నది. నౌకావిమాన సహాయము లభించు నని యీ సైన్యములు సంపూర్ణవిశ్వాసముతో నున్నవి. రామెలు యీవిధంగా యెంతదూరము వెనక్కుపోయి ఆగునో తెలియదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

రామెలుసైన్యము మిసురాటా ప్రాంతమున చేరినట్లు యింకాపత్రికలు గొన్నిసైన్యాలు పోయినట్లు మొత్తంమీద 160 మైళ్లదూరం వెనక్కుపోయినట్లు, అక్కడ మిత్రవిమానాలదాడికి గురవుతున్నట్లు మొరాలో రేడియో తెలిపింది.

రామెలు సైన్యాలను వెన్నాడుట

పారిపోతున్న రామెలు సైన్యాలను వెన్నంటుచున్న బ్రిటిషుసేనలు సుల్తానాకు పడమరగా అయిదుమైళ్లి దూరమున ఒకచోటు జేరి అక్కడనుండి ఆగ్నేయంగా ఒక మార్గమున బోయెను. సుల్తాను ప్రాంతములశత్రుసేనలతో సంఘర్షణ జరిగెను. మధ్యదారిలో సేలగనులన్నీ నాశముచేయబడెను.

సర్టీ వీరటులోడ్డుమీద శత్రువులు పోతుండగా మిత్రమండలి ఫైటర్లు బాంబర్లు దాడి జరిపెను. శత్రువిమానమొకటి సముద్రములోకి గూల్చబడెను. ఈ చర్యలలో మన విమానములు మూడు కనబడకుండపోయినవి.

చైనాయుద్ధము

చంకింగు, డిసెంబరు 21:—

ఉత్తరహునానులో యోబోనగరముపై జపానుసేనలు జరిపిన దాడి తరుగొట్టబడెను. డిసెంబరు 16 తేదీన ఉత్తరకియాంగ్సిలో సుకోలైజంక్షనుపద్ద చైనా యినికకేంద్రములను జపానువారు ఎదిరించి వెండుగ్రామములను తగులబెట్టితిరిగిపోయిరని ఒకవార్త వచ్చినది.

కలకత్తావై నేడుదయం మరొక శత్రువిమానదాడి

నష్టం స్వల్పమని ప్రభుత్వప్రకటన

ఆదివారం రాత్రి విమానదాడి వివరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22:—

'నేటిఉదయము, వేకువజామున కొలది శత్రువిమానములు కొద్ది కాలము కలకత్తా ప్రాంతముపై దాడిగావించెను. పూర్తి వివరము లింకను తెలియలేదు. కాని శత్రువువేసిన కొద్దిబాంబులవలన గాయపడినట్టి, మరణించినట్టి వారిసంఖ్య స్వల్పమనియు, ఆస్తి నష్టముగూడ స్వల్పమేననియు తెలియుచున్నది.' అని ఇండియా కమాండు జారీచేయుచు యుద్ధప్రకటన తెలుపుచున్నది.

మొదటిదాడిలో 6 విమానములు పాల్గొనెను

కలకత్తా, డిసెంబరు 21:—

ఆదివారంరాత్రి కలకత్తాప్రాంతముపై జరిగినదాడిలో దాదాపు ఆరడజను శత్రువిమానములు పాల్గొనెనని తెలియుచున్నది. నగర పరిసరములయందలి కొన్నిప్రాంతములలో చాలాబాంబులు వెదజల్లబడెను. గురిచూచి శత్రువు బాంబులు వేయలేదు. ఈ బాంబులు చాల శక్తివంతమైన చిన్నప్రేలుడుబాంబులు. ముఖ్యమని తలంపదగిన యే ప్రదేశముమీదను ఈ బాంబులు పడలేదు.

శత్రువిమానముల నడ్డగించుటకు మన ఫైటర్లు వెళ్లెను. కాని విమాన యుద్ధము లేవైనా జరిగెనో లేదో యింకను తెలియలేదు.

ప్రజల స్థైర్యము

దాడి జరిగినప్పుడు ప్రజలు ప్రశంసనీయమగు ధైర్యముతో ప్రవర్తించిరి. బాంబులు పడిన తావులలో ప్రజలు మామూలుగా పనిపాటలు చేసికొనుచున్నారు. గతరాత్రి ఏ. ఆర్. పి. వారికి యెక్కువ పని తగులలేదు. కాని వారికి నియమించినపనుల నన్నిటిని వారు వెంటవెంటనే, మిక్కిలి సమర్థతతో నిర్వహించిరి.

ఆస్తికి బహు స్వల్పనష్టము

నిన్నరాత్రి విమానదాడికి గురియైన ఒక ప్రదేశమునకు అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి వెళ్లిచూచెను. ఆస్తికి బహు స్వల్ప నష్టము కలిగినట్లు అతడుకనుగొనెను. బాంబుపడుటవల్ల భూమిలో నొక పెద్ద గుంట మాత్రమేర్పడియుండెను. అతడన్నటివారితో మాట్లాడగా వారు శాంతముగాను నిర్భయముగాను వుండిరి.

నష్టంగూర్చి కార్పరేషను సభలో ప్రశ్న

శత్రు విమానదాడివల్ల మరణించినవారి సంఖ్య యెంత, గాయపడినవారి సంఖ్య యెంత అని నేడు కలకత్తాకార్పొరేషను సభలో ప్రశ్నింపగా ఈ విషయములకు ప్రభుత్వమువారే ప్రకటింపవలసునని కార్పొరేషను చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసరు బదులుచెప్పెను.

కలకత్తాకు సివిలు డిఫెన్సు కార్యదర్శి ప్రయాణం

న్యూఢిల్లీ, డిశంబరు 21:—

శత్రువిమానదాడులను ప్రతిఘటించుటకు పని యెట్లు జరుగుచున్నదో కనుగొనుటకును ఇకముందు దాడులుజరుగుచో ప్రతిక్రియను గావింప ఇండియాప్రభుత్వంవారు బెంగాల్ ప్రభుత్వమున కెట్లు తోడ్పడ వీలగునో విచారించుటకును సివిల్ డిఫెన్సుశాఖ డైరక్టరు జనరలు, ఇండియాప్రభుత్వ సివిల్ డిఫెన్సు డిపార్టుమెంటు కార్యదర్శియగు ఇబ్బట్సన్ గారును, యితర అధికారులును వెంటనే విమానముపై కలకత్తావెళ్ల సంకల్పించుచున్నారు. ఇబ్బట్సన్‌గారితో సివిల్‌డిఫెన్సు డిపార్టుమెంటు సలహాదారు బ్రిగ్‌కమాండర్ స్టీలీపర్సిన్సుగారుగూడ వెళ్లెదరు. వీరిరువురు చిట్టగాంగ్ గూడ వెళ్లెదరు.

చిట్టగాంగ్‌పై శత్రు విమానదాడి

న్యూఢిల్లీ, డిశంబరు 21:—

కలకత్తామీదమాత్రమే గాక ఆదివారం రాత్రి 2 శత్రువిమానములు చిట్టగాంగ్ ప్రాంతములో గూడ బాంబులు వేసెనని జననష్టము గాని, ఆస్తికి నష్టముగాని కలిగినట్లు యింతవరకు తెలియలేదు.

చిట్టగాంగ్ తపాలాశాఖ సిబ్బంది ధైర్యము

చిట్టగాంగ్, డిసెంబరు 17:—

తపాలా, తంతిశాఖ డైరెక్టర్ జనరల్ షుబర్టుగారు చిట్టగాంగ్‌వెళ్లి పరిస్థితులు చూచి విమానదాడుల సమయమున శాంతముగాను, ధైర్యముతోను తమపనులు నిర్వర్తించిన తపాలాశాఖ సిబ్బందిని అత్యంతము ప్రశంసించెను.

బెంగాల్ గవర్నరుకు రాజప్రతినిధి తంతి

కలకత్తా, డిశంబరు 21:—

శత్రువిమానదాడులవలన నష్టపడిన 'ప్రథమ రాజధాని పట్టణ' ప్రజలు చూపిన ధైర్యసాహసములను, నిబ్బరమును కొనియాడుచు, నగరమునందలి రక్షణయేర్పాటులు బాగుగా పనిచేసినందుకు సంతసము వెలిబుచ్చుచు రాజప్రతినిధి బెంగాల్ గవర్నరుకు తంతివార్త పంపియున్నాడు.

ఫజల్‌ల్‌హక్కు సందేశము

ఆపత్తు కలిగినప్పుడు ప్రజలు నిశ్చలముగాను, శాంతముగాను వున్నందుకు అభినందించుచు బెంగాల్ ప్రధాని కలకత్తాపౌరులకొక సందేశము పంపెను.

మిల్లు పనివారు పనులకు వచ్చిరి

మిల్లులలోను, ఇంజనీరింగు కంపెనీలలోను పనిచేయుటకు పనివారందరు వచ్చిరి. సోమవారము ఉదయము సాధారణముగా పనులలోనికి వచ్చువారికంటె నేటి ఉదయము కొన్ని ఇంజనీరింగు కంపెనీలలో యెక్కువమంది పనికి వచ్చిరి. అని బెంగాల్ ప్రభుత్వ లేబర్ కమిషనరు తెలిపెను.

కలకత్తా ప్రజలకు హెచ్చరిక

ఇటీవల జరిగిన దాడి సమయమున చాల దీపములు బయటికి కనబడుచుండెననియు, అట్లు కనబడ నివ్వరాదనియు, ఈ నియమము నుల్లంఘించు వారిపై కఠిన చర్య కైకొనబడుననియు కలకత్తా పోలీసు కమిషనరు హెచ్చరిక గావించుచున్నాడు.

ఉచితము

బ్రిటిష్ న్యూగోల్డు అభరణాల యేజన్సీని తీసుకొంటే మీరు నెలకు రు 500 ల వరకు సంపాదించ వచ్చు. డిజైన్లు, అందం, రంగు, శాంతి పరికరాలలో అవి నిజమైన బంగారు వాటికి తీసిపోవు. ఒకజత కావిపోసులు, రెండు ఉంగరాలు, రెండు జతల గాజులు, 4 తులాల బ్రిటిషు న్యూగోల్డు కలిగిన శాంపిలు పెట్టి పంపుతాము. యేజన్సీవరతులు కొన్యాటలాగు ఉచితము. L(2-65)

GOOD LUCK CO. (A.M.P.2)
30, Nisbet Road, Lahore.

WANTED

WANTED MATRICS, NON-Matrics for Sub-offices establishments in Madras Presidency. Apply The Indo Finance & Transportation Corporation, Delhi.

కావలెను

రాంపూరులోజిగ్గిలాల్ కమలాపత్ గారిచే నెలకొల్పబడిన గ్యాస్ ప్లాంట్ మాన్యుఫ్యాక్చరుయొక్క పెద్ద ఫ్యాక్టరీకి తీతుపనివారు, వెల్డర్లు, కమ్మరులు, తగరపు పనివారు, ఫిట్టర్లు మొదలైన మంచి టెక్నికల్ అనుభవము గలవారు కావలెను. అనుభవమున్నవారే దరఖాస్తును పంపుకొనవలెను. వివరములకు:— బాక్సు నెం. 1884 c/o ఆంధ్రపత్రిక, మద్రాసు

వేలంనోటీసు

త్రూర్పగోదావరి జిల్లా తుని గ్రామంలోయున్న శ్రీరామ క్రిస్టా వైన్ మిల్లు అను స్టీం యింజను గల రైసుమిల్లు అద్దెకు యిచ్చుటకు పబ్లికు వేలం వేయబడును గాన సదరు మిల్లు అద్దెకు పుచ్చుకోదలచిన వారు ది 26-12-42 తేదిని సదరు మిల్లువద్దకు రాకోరుచున్నాము. కావలసిన వివరములకు సదరు మిల్లు మేనేజరు అయిన చామర్లకోట కాపురస్తులు కటకం వెంకటాజు గారి కుమారుడు వీరరాజు గారిని గాని తుని కాపురస్తులు చక్కా గవరయ్యగారి సూర్యన్నారాయణ గారిని గాని అడిగి తెలుసుకోవలెను. సదరు తేదీని సదరు మిల్లు భాగస్తులు మెజారిటీని బట్టి ఆభరు పాటుదారునికి ఖాయపరచబడును.

కటకం వీరరాజు,
సానుర్లకోట.

టెండరులు

కర్నూలు జిల్లాబోర్డు

ఇండుమూలముగా తెలియజేయునదేమనగా, 1942-43 వ సంవత్సరమునకు కర్నూలు జిల్లాబోర్డు ఆయుర్వేదవైద్యశాలలకు మద్రాసు సెంట్రలుబోర్డు ఆఫ్ యిండియన్ మెడిసిన్సువారిచే ఆమోదింపబడిన జాబితాప్రకారము ఆయుర్వేదమందులు సప్లయి కావలెను. టెండర్లు 10-1-43 వ తేదిలోగా ధరావత్తుతోఁది రు 25-0-0 లు చెల్లించవలెను. అన్నిమందులు మాసర్లు పంపవలెను. అవి 15-1-1943 వ తేది జరుగు కమిటీలో పెట్టబడును.

కర్నూలు తేది 17-12-42 } బి. పి. శేషిరెడ్డి, స్పెషలు ఆఫీసరు.

మద్రాసు సిటీలోను బయటను గవర్నమెంటు ఆస్పత్రులకు 1-4-1943 మొదలు 31-3-1944 వరకు కావలసిన ఆహారపదార్థములు, యితర ఆస్పత్రి వస్తువులు సరఫరా చేయుటకు ఆసక్తి ఆస్పత్రుల సూపరింటెండెంట్లచే 4-1-1943 సోమవారము మధ్యాహ్నము 2 గంటల వరకు టెండర్లు తీసుకోబడును.

టెండరు నమూనాలు, ఆస్పత్రికి కావలసిన వస్తువుల పెట్టెలు, 2 టెండరు ఫారముల యొక్క అచ్చుప్రతి ఆయా ఆస్పత్రులకు దరఖాస్తుపెట్టుకొని తీసికొనవచ్చును. అందు క్రింద ఒకరూపాయి మద్రాసు రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియాలోగాని, యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వీ బ్రాంచీలోగాని, లేక ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని, మద్రాసు గవర్నమెంటు పేర "XXVII మెడికల్-మిస్ లేనియస్" అను ఖాతాలో జమకట్టించి, సదరు చలానా రశీదును దరఖాస్తుతో జతపరచవలెను.

(అనుమతిని)

మద్రాసు గవర్నమెంటులో సర్జన్ జనరలు, పర్సనల్ అసిస్టెంటు.

బహిష్కృత — మీరణంపడ్డ పిల్లలు, నెలలుతక్కువ నిలబడియున్నవారు ఉపయోగించి (రిజిస్టర్డు) న్యూరంగా పాలివేయకుండా యథాప్రకారంగా ఖుర్కుత్రాగుటకు తోడ్పడును. సంతానవిరోధానికిగూడ పనికివస్తుంది. రూ. 2/- (పోస్టేజీ 9 అ. వెచ్చు.

Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Chenditolla (Russa), Tollygunge
CALCUTTA.

గంటలపంచాంగం

చిత్రభానునం॥ మార్గశిర బ॥ ప్రథమ
1942 సం॥ డిసంబరు 23 బుధవారం
బు॥ కృ॥ ప్ర రా 9-20 ఆరు రా 9-24 వర్జ్యం లేదు.
బు॥ ద్వితీయ డిసంబరు 24 గురువారం
గు॥ రా 11-34 పున రా 12-1 వర్జ్యం ప 10-29 మొ 12-19 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ డిసంబరు 22 తేది
మంగళవారము

పట్టాదారులకు రక్షణలు

గుంటూరునందు సమావేశమైన ఆరవ ఆంధ్రదేశ భీమా పట్టాదారుల సమావేశమువారు గావించిన సూచనలలో అధికారులును, కంపెనీల నిర్వాహకులును గూడ గమనింపదగినవి పెక్కులు గలవు. ఇటీవల కేంద్రప్రభుత్వము వారు గావించిన భీమాశాసనము వలన, భీమాకంపెనీలవ్యవహారములు సౌష్ఠవముగ నిర్వహింపబడునటులు చేయుటకు చాల కట్టుబాటు లొనర్పబడెను. పట్టాదారుల సొమ్ములకు రక్షణ యొసగుటకు గూడ కొన్ని నిబంధన లేర్పరుపబడెను. కాని, వానితో పట్టాదారుల చిక్కు లన్నియు తీరెననిగాని, వారి హక్కు లన్నియు సంపూర్ణముగ రక్షింపబడెనని గాని చెప్పుటకు వీలులేదు. భీమా వ్యాపారమును గురించి శాసననిర్మాణమునకు గడంగుట కీ దేశమున నిదియే ప్రథమప్రయత్న మగుటచే, ముఖ్యముగు విషయములు గూడ కొన్ని ఈ శాసనమున లోపించి యుండుట సహజము.

పట్టాదారుల భీమా మొత్తమును గూడ, బాకి జప్తులనుండి మినహాయింపవలె ననునది పైనమావేశము వారు దెలుపు కోర్కెలలో ముఖ్యమైనది. ప్రస్తుతము ఉద్యోగస్థులు పరిమించుకొనిన తరువాత వారి కొసగబడుచుండు పెన్షనులను గాని, ప్రావిడెంటు ఫండులు గాని, బాకీల క్రింద జప్తుచేయబడుటకు వీలులేదు. జీవిత భీమాలలో గూడ అత్యధిక భాగము, పెన్షనులవలె వృద్ధాప్యమున జీవనము గడపుటకును, కుటుంబ పోషణమునకును ఆధారముగ నుద్దేశింపబడినవే. కనుక జయపురం మహారాజుగారు సూచించినట్లు భీమాసొమ్మునుగూడ జప్తులనుండి మినహాయించుట న్యాయము. అన్నితరగతుల భీమాలకును ఇట్టి మినహాయింపు నొసగుట కిష్టములేనియెడల, ప్రావిడెంటు ఫండులు, పెన్షనులవలె, అశక్తులై పరిమించుకొనునపుడు జీవనాధారముగ నుపకరించుట కుద్దేశింపబడిన భీమా మొత్తములనైన మినహాయించుటకు ఆక్షేపణ యుండరాదు.

అదిగాక, భీమా కంపెనీల పరిపాలకవర్గములందు పట్టాదారులకు గూడ భాగస్వాములతో సరిసమానమగు ప్రాతినిధ్య మొసగవలెననియు, కేంద్రభీమా సలహాసంఘమునందు గూడ ప్రాతినిధ్యముండవలెననియు గూడ పైసమావేశము వారు గోరిరి. బాయింటు స్టాకు పద్ధతి పై నెలకొల్పబడిన భీమా కంపెనీలయందు పట్టాదారుల కిటీవల వరకును ప్రాతినిధ్యము డెడిదిగాదు. భీమాశాసనము అమలులోనికి వచ్చినతరువాత, కొంత ప్రాతినిధ్య మొసగబడుచున్నది. ఈ కంపెనీలకు మొదలుపెట్టి చేసినది వాటాదారులైనను, పిమ్మట నీ కంపెనీలకు చేరు సొమ్ము పట్టాదారులది. వాటాదారుల పెట్టుబడికంటె నిది అనేక రెట్లుండును. అందుచే, నా మొత్తముల పరిపాలించుటయందు, పట్టాదారులకు వాటాదారులతో సరిసమానముగనైన ప్రాతినిధ్యమొసగవలెనను కోరిక అసమంజసమైనదని యెవరును చెప్పజాలరు. భీమాశాసనముక్రింద ప్రభుత్వము వారు నియమించిన సలహా సంఘమూన, వాటాదారులకు ప్రాతినిధ్యమున్నది. పట్టాదారులకు మాత్రము లేదు. పట్టాదారుల హక్కులను అధికారులు కనిపెట్టుచుందురను విషయము నిజమే. కాని కంపెనీ నిర్వాహకులకు ప్రాతినిధ్య మొసగినపుడు పట్టాదారుల కొసగకుండుట భావ్యముగాదు. కనుక ఈ కోర్కెను అంగీకరించుటకు అధికారులకెట్టి యాక్షేపణయు నుండరాదు.

పాశ్చాత్యదేశములయందు భీమా పద్ధతి, ప్రజలలో పూర్తిగవ్యాపించి యున్నను ఈ దేశమున మాత్రము ఇంకను అట్టి శుభావహమగు పరిస్థితు లేర్పడలేదు. 40 కోట్ల జనాభా గల ఈ దేశమున భీమా చేసిన వారి సంఖ్య 8 లక్షలకంటె యెక్కువయుండదని అంచనా వేయబడెను. ఈ దేశమున నిపుడపారముగ వ్యాపించి యున్న ఋణగ్రస్తతయు, దారిద్ర్యమును కొంతవరకైన తగ్గవలె ననినయెడల, భీమాపద్ధతి విరివిగ వ్యాపింపవలెను. ఇది ప్రస్తుతము చాలవరకు భీమా కంపెనీలొనర్చు ప్రచారముపైననే ఆధారపడియుండును. ఈ ప్రచారమును ఏజెంటులకు వదలివేయుటకు బదులు, కంపెనీలన్నియు కలసి భీమా పద్ధతి వలని ప్రయోజనముల ప్రజలకు దెలుపుటకుగాను, సమష్టిగ ప్రచార మొనర్పవలెననియు, తమతమ కంపెనీల ప్రత్యేకతను గురించి వివరించు కార్యమును మాత్రమే ఆయా కంపెనీల ఏజెంటులకు వదలివేయవలెననియు, సభాధ్యక్షులగు కాజీగారు గావించిన సూచన భీమా కంపెనీల కెంతయు అనుసరణీయము. ఈ పద్ధతివలన, భీమా పద్ధతిపై ప్రజల కెక్కువ ఆదరాభిమానములు గలుగుటయెగాక, భీమా ఏజెంటుల స్థితిగూడ ఇప్పటికంటె చాల గౌరవప్రదమగును.

నడియాడులో తుపాకి కాల్పులు

సూరతులో బాంబులు

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమదాబాదు, డిసెంబరు 21:— గుజరాతులో నడియాడుకు సమీపమున నిన్నరాత్రి కొందరు రైలుపట్టాలను తీసివేయుచుండగా పోలీసువారు నారిమీద తుపాకులను కాల్చిరి. ప్రజలలో వకనికి గాయములు తగిలెను. తక్కినవారు పారిపోయిరి.

అహమదాబాదు పోలీసులపై రాళ్లు

నేడు అహమదాబాదు నగరములో కలుపూరు గోడ్డుమీద ప్రజలు పోలీసువారిపై రాళ్లనవిసరిరి. వకనికి స్వల్పముగా గాయములు తగిలినవి.

హైస్కూలులో బాంబు పేలుడు

లిస్నగరులోని హైస్కూలులో రెండు బాంబులు పేలినట్లున్న, నష్టమేమీన్నీ కలుగలేదనిన్నా యిచట ఒకపత్రిక ప్రకటించెను.

సూరతులో 12 బాంబులు దొరకుట

గత వారంలో పోలీసువారు సూరతులో ఒక యింటిని సోదాచేసిరి. ఆ యింటిలో 12 నాటుబాంబులు దొరికినవి. ఆ యింటిలో నున్నవారిని ఐదుగురిని పోలీసువారు అరెస్టుచేసిరి.

డాన్ వద్ద రష్యాసేనల విజృంభణ

శత్రుసేనల అతిక్లిష్టస్థితి

మిల్లిరోవా త్వరలో రష్యావశం కావచ్చును

రష్యావిజృంభణ ఒత్తిడిని జర్మనీ అంగీకరించుట

సాలుహోం, డిసంబరు 21:— స్టాక్‌హోంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇట్లా వ్రాస్తున్నాడు:—

డాన్‌నది మధ్యరంగంలో రష్యనులు ప్రారంభించిన విజృంభణల క్రమంగా ఉత్తర యన్ సరిహద్దులను సమీపిస్తున్నది. నమ్మటానికి వీలులేనన్ని టాంకుదళాలతోను, పదాతులతోను బ్రహ్మాండంగా వీరు సాగి వస్తున్నారని బెర్లిన్ ఈ రష్యను విజృంభణాన్ని వర్ణించింది. జర్మను, ఇటాలియను సేనలు కిదివర కెన్నడూ కలగని వొత్తిడి కలుగుచున్నట్టు అక్షరాజ్యపక్షం నుంచి వెలువడిన రిపోర్టులే అంగీకరిస్తున్నవి. ఈ మూడవ రష్యను విజృంభణ మరుగోజులు నిన్నిరోధంగా సాగినదై మిల్లెరోవోకు 50 మైళ్లల్లోవున్న వోరోషిలావ్‌గ్రాదు పట్టణానికి అపాయము తెచ్చిపెట్టబోతున్నది. వోరోషిలావ్‌గ్రాదు ప్రస్తుతం జర్మనుచేతుల్లో వున్న గొప్ప పారిశ్రామిక కేంద్రం. రష్యను లిప్పుడు విజృంభించటం మిల్లెరోవోపైపుకు-మిల్లెరోవోకు చేరారా అంటే రష్యన్ సైన్యం ఉక్రెయిన్ సరిహద్దులకు ముప్పయి మైళ్లలో వుంటుంది.

జర్మనుసేనల క్లిష్టస్థితి

డాన్, చిత్రవరులకూ, చిర్, బాసెట్సు నదులకూ మధ్య రష్యను సైనికులను నిరోధిస్తూవుండే జర్మను సేనలకి రష్యను విజృంభణ అత్యంత భయంకరం. ఈ యెత్తుపూర్తిగా కొనసాగిందా అంటే స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం పర్యవసానానికి ఇది చాలావరకు తోడ్పడుతుంది. మిల్లెరోవో వారోనెజ్ రాస్టాఫ్ రైల్వేలైను మీద వుంది. ఇంకా తూర్పువైపున్న జర్మను సైనిక కేంద్రాలకు సరఫరాలకు ఈ పట్టణం విశేషంగా ఉపకరించింది. మిల్లెరోవోకు పై భాగంలోవున్న రైలుమార్గం జర్మనులకు పనికిరాకుండా పాడుచేయబడినట్లు వూహించవచ్చును.

బెర్లిను అంగీకారం

డిసెంబరు 21:— స్టాక్‌హోంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా తెల్పుతున్నాడు: డాన్ మధ్య ప్రాంతంలోని పరిస్థితి చాలా క్లిష్టమంగా వున్నట్టు బెర్లిన్ నేడు అంగీకరించింది. జర్మను, ఇటాలియన్ సైనికులకు కని, విని యెరుగని వొత్తిడి కలుగుతున్నది. కొన్నిచోట్ల వీరు పశ్చిమంగా తిరిగి పోవలసి వచ్చింది. పోరాటం మరింత తీవ్రమౌతూనే వుంది.

వాటోటెన్ సేనాని సైన్యాలు మిల్లెరోవో జంక్షనుకు 250 మైళ్లపై భాగంలో వారోనెజ్-రాస్టాఫ్‌రైలు మార్గాన్ని భేదించినట్లు మాస్కోలోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెల్పుచున్నాడు.

మిల్లెరోవో అక్రమణం త్వరలో జరుగవచ్చును

ప్రస్తుతం రష్యను విజృంభణయొక్క తీవ్రతను బట్టి యోచిస్తే మిల్లెరోవో సంరక్షణపరంగాను జర్మనులు చాలినంత సైన్యాన్ని సమకూర్చుకునే లోపలనే రష్యనులు ఆ పట్టణాన్ని ఆక్రమించవచ్చునని వూహించటానికి వీలున్నప్పటికీ, జర్మనులు వార్షిలావ్‌గ్రాదును అతి సాహసంతో సంరక్షిస్తారని నమ్మకంగా చెప్పవచ్చు. చిర్ నదియొక్క పైభాగాన్ని సంరక్షిస్తూ వుండే జర్మను సైన్యాలు ఎడమభాగానికి అపాయం కలిగేట్టుంది. వార్షిలావ్‌గ్రాడ్, మిల్లెరోవోల సంరక్షణకు విశేషసైన్యం కావలసివుంది. కాబట్టి, సరోవిఖానో నుంచి బయలుదేరి వస్తున్న రష్యను విజృంభణను అరికట్టటానికి జర్మనులు కొత్త పథకాలను పంపకపోకుండా వున్నారు. డాన్ ప్రాంతంలో ఏర్పడిన తీవ్రపరిస్థితినుండి దృష్టిని మరల్చటానికై రెజెన్, టోరపెట్సు ప్రాంతాల్లోని రష్యను విజృంభణమే చాలా ప్రధానమైనది జర్మను ప్రతినిధులు అనసాగారు.

గారికాఫ్ సేనానియొక్క రష్యన్ దళాలు మిల్లెరోవోకు 20 మైళ్లలో వున్నవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి రాస్తున్నాడు. మిల్లెరోవో స్టాఫ్‌కు 140 మైళ్ల దూరంలోవుంది. ప్రస్తుత రష్యన్ విజృంభణానికి వెనుకటివాటికి పోటీయేలేదు. ఈ సారి అతితీవ్రవేగంతో సాగిపోతున్నది. వాటుటిన్ సేనాని సైన్యాలకూడా గారికాఫ్ సేనలను కలుసుకున్నట్లు తెలుస్తున్నది. రెండుసైన్యాలు ఏకమై డాన్‌వంపులో ఉత్తరదిశవంతనూ ఆక్రమించుకుంటూ, ఆ ప్రాంతంలో శత్రునిశ్శేషం చేసివేస్తున్నవి. రష్యనుసేనలు ఉక్రేను పోలిమేరల మీదికి వచ్చినట్టే తాము వచ్చినదానికంటె వేగంగా జర్మను లీప్రాంతాన్నుంచి పరుగెత్తిపోతున్నారు.

వెలికీల్యూకీలో రష్యాసేనలు

వెలికీలూకీలోకి రష్యనుసైన్యాలు ప్రవేశించినవని బెర్లిన్ నేడు అంగీకరిస్తూ ఈ సైనికులు తరిమివేయబడ్డారని మాత్రం చెప్పుతున్నారు.

స్టాలిన్‌గ్రాడువద్ద జర్మనిసేనల చిక్కులు

స్టాలిన్‌గ్రాడువద్ద జర్మనుల స్థితి చాలా విషమంగా పరిణమించబోతున్నది. జర్మను లిక్కడ డాన్‌వాగ్గా నదులమధ్యభాగాన్నున్నారు. ఈ ప్రాంతంలో విపరీతమైన అనావృష్టి మైన టాంకు పదాతిదళాలయుద్ధాలు చెలరేగుతున్నవని బెర్లిన్ రేడియో ఈ రణరంగాన్ని యావత్తూ ఒక్క ముక్కలో కొట్టేసింది. కాకసస్ నుంచి కూడా రష్యనులు జర్మనులను తాకుతున్నారు కొన్నిచోట్ల జర్మను సంరక్షణలను భేదించారు.

సోవియటు ప్రకటన

సోవియటు ప్రకటనలో ఇట్లా వున్నది: డాన్‌నది మధ్య ప్రాంతంలో రష్యను సైనికవిజృంభణ సాగుతూనే వుంది. శత్రువులు దక్షిణంగాను, నైరృతిదిశగాను పారిపోతున్నారు. ఆయుధసామగ్రి నెక్కడి దక్కడ విడిచిపెట్టి పరుగెత్తుకున్నారు. జర్మనులు వెనుకకు తిరిగి నిరోధించటానికి ప్రయత్నించి చోట్లంతటా, రష్యనులు వారిని వోడించారు. ఒక రష్యన్ పటాలం 1300 జర్మను ఆఫీసరులు, సైనికులను హతమార్చి, 540 మంది జర్మనులను ఖైదీలుగా పట్టుకొన్నది. 11 టాంకులు, 48 ఫిరంగులు, 170 లారీలు, 2000 సుత్తాలు తదితర ఆహార ఆయుధ సామగ్రి రష్యనుల చేతుల్లో పడింది.

స్టాలిన్‌గ్రాడు పాక్టరిప్రాంతం

స్టాలిన్‌గ్రాడు ఫాక్టరీ ప్రాంతంలో రష్యను విజృంభణ సాగుతూనే వుంది. స్టాలిన్‌గ్రాడుకు పశ్చిమోత్తరంగా శత్రువులు టాంకు, మోటారు కాల్బలాలను రష్యనులు డీకొన్నారు విశేష నష్టం జరిగిన మిమ్మట జర్మను లిక్కడ గవ్యనులను కొంచెం వెనక్కి పెట్టవలిగారు. జర్మనులనష్టం 17 టాంకులు, 700 పైగా సైనికులు.

ఆదివారంనాడు స్టాలిన్‌గ్రాడ్ పైరృతి రంగంలో జరిగిన యుద్ధం అసమానమైనది. కొత్తగా వచ్చిన జర్మను మోటారు కాల్బలాలూ, టాంకుదళాలూ తీవ్రోజంతాత్ముడ్డి చుట్టుముట్టి వెంచిన రష్యనుసైన్యాలతో తీవ్రంగా తలపడ్డారు. స్టాలిన్‌గ్రాడుకు పశ్చిమోత్తరంగా వున్న రష్యనుసైన్యం శత్రువుపైకొత్తదెబ్బతీసింది. ఒకపట్నాన్ని పట్టుకుని అక్కడి జర్మను పటాలాన్ని సమూలంగా నాశనంచేసింది. బొగూచార్ నుంచి స్టాలిన్‌గ్రాడువరకూ డాన్‌నదిపై 350 మైళ్లపొడవున ఒక బ్రహ్మాండమైన యుద్ధ మిప్పుడు సాగుతున్నది. స్టాలిన్‌గ్రాడువద్ద చిక్కుకొన్న తమ సైన్యాలను రక్షించుకోటానికి జర్మనుల కింకా కొంత వీలున్నది. ఈలోపుగ రష్యనులు విజృంభించి జర్మనువ్యూహాన్ని తలక్రిందులు చేశారు. దక్షిణదిశను హిట్లరు వేసిన కార్యక్రమం భగ్నమైపోయింది. దక్షిణరష్యాలోని హిట్లరుసైన్యాలకు జర్మనులతో ఏవిధమైన సంబంధంలేకుండా తెగగొట్టటానికి రష్యనులు ప్రయత్నిస్తున్నారు.

బూనా యుద్ధము

శత్రువుకు విపరీత నష్టము

నైరృతిపసిఫిక్కు ప్రధానకార్యాలయము, డిసెంబరు 21:— బూనాలో మిత్రమండలి టాంకులు విపరీతముగ దాడిని జరిపెను. ఈ టాంకులు ఆస్ట్రేలియనులు అమెరికనులు నడిపిరని జెనరలు స్టూవర్టులైటు టాంకులను వాడిరని తెలిసినది. ఈ దాడి ప్రధానంగా యింకా జపానుచేతులలో ఉన్న బూనా విమానాశ్రయంమీద జరిగింది.

ఇతర రంగాలలో కొంత విజయము గల్గెను. గోనాకు ఉత్తరంగా జపాను పహరా సేనలను నాశము చేసెను. మిత్రసేన లింకను సానందా ప్రదేశంమీద దాడిచేస్తూనే ఉన్నది. అక్కడ రెండు మరఫిరంగుల స్థావరములు పనిచేయకుండా చేసెను. శత్రువుకు విపరీత నష్టము గలిగెను. జపాను సేనాని లెఫ్టినెంటు జెనరలు టొమిటాలో హతుడు చంపబడెను.

బర్మాపైదాడి

(1-వ పేజి తరువాయి)

న్ని అతిశయంగా భావించరాదని హెచ్చరించుచున్నది.

